జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజల కోసం
## నిజామాబాద్
శనివారం 2 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

### ఎంజిఐ- యాప్ ద్వారా ప్రజలను

## మోసగిస్తున్న ఇద్దరి అరెస్టు

ల



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ జనవరి 1 : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎంజిఐ- యాప్ ద్వారా ప్రజలను మోసగిస్తున్న ఇద్దరు మోసగాళ్లను అరెస్టు చేసినట్లు నిజామాబాద్ ఎసిపి రాజా వేంకట్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ ఎసిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎసిపి రాజా వేంకట్ రెడ్డి మాట్లాడుతూ ఆన్ లైన్ యాప్ ( ఎంజీఐ ) ద్వార 12 మంది నుంచి రెండు లక్షల యాభై వేల రుపాయలు పోగోట్టుకున్న బాధితుల పిర్యాదు మేరకు స్థానిక ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిజామాబాద్ నార్త్ సిఐ

## శాసన మండలి ఎన్నికలకు

# పకడ్బందీ ఏర్పాట్లు




### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### పక్కాగా ఎన్నికల ప్రవర్తన

### నియమావళి అమలు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, ఫిబ్రవరి 01 : శాసన మండలి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. శాసన మండలి పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలతో కూడిన పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నిజామాబాద్ జిల్లాలో చేపట్టిన చర్యల గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సీఈఓ దృష్టికి తెచ్చారు. జిల్లాలో పట్టభద్రులకు సంబంధించి 33 మండలాలలోని 48 పోలింగ్ కేంద్రాల పరిధిలో 30593 మంది ఓటర్లు, ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 33 పోలింగ్ కేంద్రాల పరిధిలో 3529 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ పక్కాగా అమలయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరుపుతూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు సంబంధించి పాటించాల్సిన నిబంధనల గురించి ఎన్నికల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆయా రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:




## ఎం.ఈ.ఎస్ ప్రొబెషనరీ అధికారుల బృందం క్షేత్రస్థాయి అధ్యయనం



## క్రీడ స్ఫూర్తి వల్ల దేశ భక్తి పెంపొందుతుంది

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ జనవరి 1:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎంజిఐ- యాప్ ద్వారా ప్రజలను మోసగిస్తున్న ఇద్దరు మోసగాళ్లను అరెస్టు చేసినట్లు నిజామాబాద్ ఎసిపి రాజా వేంకట్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ ఎసిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎసిపి రాజా వేంకట్ రెడ్డి మాట్లాడుతూ



# కాంగ్రెస్ భవన్ ఎదుట సంబరాలు





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఉమ్మడి మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని ప్రకటించడంతో యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు శనివారం నిజామాబాద్ నగరంలోని కాంగ్రెస్ భవన్ వద్ద టపాకాయలు కాల్చి, స్వీట్లు తినిపించుకుని సంబరాలు చేసుకున్నారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణు రాజ్ లు మాట్లాడుతూ నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం ఆనందంగా ఉందని, దాదాపు ఆయన గెలుపు ఖరారు అయిందని అన్నారు. కొన్ని సంవత్సరాలుగా నరేందర్ రెడ్డి విద్యారంగంలో ఎనలేని కృషి చేశారని విద్యార్థి సమస్యల పట్ల, నిరుద్యోగుల సమస్యల పట్ల, పట్టభద్రుల సమస్యల పట్ల ఆయనకు పూర్తిస్థాయి అవగాహన ఉందని అన్నారు. ప్రజా సమస్యలను, పట్టభద్రుల, నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారం దిశగా ఆయన కృషి చేస్తారని వారు అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## పీడీఎస్ యూ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ

# దిష్టిబొమ్మ దహనం




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ ఫిబ్రవరి 01 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ ప్రొఫెసర్ల రిటైర్మెంట్ వయసు 60?నుండి 65?సంవత్సరాలకు పెంచడాన్ని నిరసిస్తూ నిజామాబాద్ నగరంలోని దుబ్బా చౌరస్తాలో పీడీఎస్ యూ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం,తమ ఇంటిని,తల్లిదండ్రులను కుటుంబాలను వదిలి ఉద్యోగాల కొరకు కష్టపడి చదువుతున్నారన్నారు. యూనివర్సిటీల్లో బోధన,బోధనేతర సిబ్బంది ఖాళీల భర్తీ నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారన్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ,ఇప్పుడున్న ఉద్యోగుల,యూనివర్సిటీ టీచర్ల రిటైర్మెంట్ వయసు 60నుండి 65సంవత్సరాలు వరకు పెంచడం సిగ్గు చేటన్నారు. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని,యూనివర్సిటీలో ఖాళీ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్లు విడుదల చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలోని ఉద్యోగుల పదవీ విరమణ వయసు 60ఏళ్లకే పరిమితం చేయాలని,ఖాళీ పోస్టుల భర్తీ కోసం ఉద్యోగ క్యాలెండర్ ను ప్రకటించి,ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ నగర నాయకులు నాగేష్,నజీర్,రేహాన్,సంతోష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ స్థలాన్ని జిల్లా కోర్టుకు కేటాయించాలని

# హైకోర్టు న్యాయమూర్తులకు వినతి


**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:నిజామాబాద్ ఫిబ్రవరి 01 :** నిజామాబాద్ జిల్లా కోర్టు ఆవరణను ఆనుకుని ఉన్న పూర్వ విద్యాశాఖ స్థలాన్ని జిల్లా కోర్టుకు కేటాయించాలని హైకోర్టు న్యాయమూర్తులు అలిశెట్టి లక్మి నారాయణ, జె.శ్రీనివాసరావు లకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ వినతిపత్రం అందజేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టుల నూతన భవనాల శంకుస్థాపన కార్యక్రమానికి శనివారం హాజరైన న్యాయమూర్తులను కలిసి మాట్లాడారు. పెరిగిన కోర్టుల సంఖ్య,దానికి అనుగుణంగా న్యాయవాదుల,కోర్టుసిబ్బంది కక్షిదారుల వాహనాలు పెరిగి పోవడం వలన జిల్లాకోర్టు ఆవరణ ఇరుకిరుగా మారిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మహిళలపై అత్యాచారాల, హింసను విచారించే ప్రత్యేక న్యాయస్థానం, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు,నిజామాబాద్ ఐదవ అదనపు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు,నిజామాబాద్ ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జిల పోస్ట్ లు ఖాళీగా ఉన్ననేపథ్యంలో వాటిని భర్తీ చేయాలని విన్నవించారు. వినతిపత్రాలు స్వీకరించిన హైకోర్టు న్యాయమూర్థులు సానుకూలంగా స్పందించి నట్లు జగన్ తెలియజేశారు.



కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యుడు రాజేందర్ రెడ్డి, బార్ కోశాధికారి ఎ.దీపక్, న్యాయవాది ఆరేటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 5న రైతు సదస్సును విజయవంతం చేయండి

### చెరుకు ఉత్పత్తిదారుల సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, ఫిబ్రవరి 1 :** ఎన్సీఎస్ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని ప్రభుత్వం తెరిపించి నడిపించాలని డిమాండ్ తో ఈనెల 5న నిర్వహించే రైతు సదస్సును విజయవంతం చేయాలని చెరుకు ఉత్పత్తిదారుల సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య పిలుపునిచ్చారు. నగరంలోని ఆర్య నగర్ లో గల చెరుకు నాయకులు పోచారం సంతోష్ నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడ–1ారు. ఈ సదస్సును జిల్లా కేంద్రంలోని ప్రగతి నగర్ మున్నూరు కాపు కళ్యాణ మండపంలో చెరుకు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సహకార రంగంలో కొనసాగిన ఏకైక చెక్కర ఫ్యాక్టరీ ఎన్సిఎస్ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీ అని, ఇది నిజామాబాద్ లో నాలుగు శాసనసభ నియోజకవర్గ పరిధిలోని 70 గ్రామాలలో ఇప్పటికీ చెరుకు పండించడానికి రైతులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ఫ్యాక్టరీని తెరిపించి నడిపించాలని డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరీలో 23,000 మంది సభ్యులుగా 8,000 మంది రైతులు రెగ్యులర్గా చెరుకు సప్లై చేసే వారని, ఇందులో 6వేల మంది వ్యవసాయ కూలీలకు పని దొరుకుతుందని, పర్మినెంట్గా 500 మందికి ఉపాధి దొరుకుతుందని అన్నారు. ఈ ఫ్యాక్టరీ 99 ఎకరాల విస్తీర్ణంలో ఉందని దీనిని అమ్ముకుంటే 400 నుంచి 500 కోట్ల రూపాయలకు వస్తాయని దీనిని అమ్ముకుందామని కొందరు రాజకీయ నాయకులు కుట్రలు పన్నుతున్నారని అన్నారు. వారి ఎత్తులు రైతు ఉద్యమం ముందు ఫలించలేక చతికిల పడ్డారని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంత రైతులకు ఇచ్చిన మాట ప్రకారం చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని అందుకు అసెంబ్లీలో సబ్ కమిటీ వేశారని, వేసిన సబ్ కమిటీ ఈ ప్రాంతంలో పర్యటించి పరిశీలించందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత బిఆర్ఎస్ పార్టీ లాగా కాలయాపన చేయకుండా చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించేందుకు తగిన కృషి చేసి తగిన నిధులను కేటాయించాలని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ రైతు నాయకులు పోచారం సంతోష్, బి. లక్ష్మారెడ్డి, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య, కొట్టే గంగాధర్, ఆర్. పృధ్వీరాజ్, పాల్గొన్నారు.

## ఎంజిఐ- యాప్ ద్వారా ప్రజలను

# మోసగిస్తున్న ఇద్దరి అరెస్టు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ జనవరి 1 :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎంజిఐ– యాప్ ద్వారా ప్రజలను మోసగిస్తున్న ఇద్ధరు మోసగాళ్లను అరెస్టు చేసినట్లు నిజామాబాద్ ఎసిపి రాజా వేంకట్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ ఎసిపి కార్యాలయంలో శనివారం ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎసిపి రాజా వేంకట్ రెడ్డి మాట్లాడుతూ ఆన్ లైన్ యాప్ ( ఎంజీఐ ) ద్వార 12 మంది నుంచి రెండు లక్షల యాభై వేల రుపాయలు పోగోట్టుకున్న బాధితుల పిర్యాదు మేరకు స్థానిక ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిజామాబాద్ నార్త్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ లక్ష్మయ్య ల అధ్వర్యంలో కేసులు నమోదు చేసి విచారణ చెపట్టగా నగరంలోని ముజాహిద్ నగర్ కు చెందిన పోటోగ్రపి పని చేసే షేక్ అమేర్ అలియాస్ ఖలీల్, భర్కత్ పురకు చెందిన డేలివరి బాయ్ గా పని చేసే సయ్యద్ ఇమ్రాన్ ఆలీలను అధుపులోకి తీసుకోవడంతో కేసు కోలిక్కి వచ్చిందని ఎసిపి తెలిపారు. ఆన్ లైన్ లో డబ్బులు సంపాధించడం ఎలాగా అని టెలిగ్రాం యాప్ లో వెతుకుతుండగా ( ఎంజిఐ) యాప్ ద్వారా పెట్టుబడులు పెట్టాలని షేక్ అమేర్ ముందుగా తెలుసుకున్నాడని, అతని ద్వారా సయ్యద్ ఇమ్రాన్ జాయిన్ అయ్యడని తెలిపారు. ఈ యాప్ ద్వార ఇద్ధరు కొందరిని మెంబర్ లుగా చెర్పించారని దాని కోసం నగరంలోని ముజాహిద్ నగర్ హస్మీ కాలనీలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించరన్నారు. దానికి యాప్ నిర్వాహకుల ద్వారా డబ్బులు పొందిన ఇద్ధరు చాలా మంది చేత పెట్టుబడులు పెట్టించారని తెలిపారు. స్కానర్ ద్వారా పెట్టుబడులు పెట్టించి వాటిని మళ్లి వెనక్కి తీసుకోకుండా ఫ్రీజ్ చేసేవారని, ఆపర్స్ డబ్బులు పొందాలంటే మళ్లీ పెమేంట్ చేయాలని మోసాలకు పాల్పడ్డరని తెలిపారు. ఎంజిఐ యాప్ పర్చువల్ యాప్ ఐపి అడ్రస్ కాలిపోర్నియాలోని లాస్ ఎంజీల్స్ నుంచి ఆపరేట్ చేస్తున్నట్లు, భారత్ లో శాలి వర్మ ఆపరేట్ చేస్తున్నట్టు చేసి ప్రజలను నమ్మించి మోసం చేశారన్నారు. ఎంజిఐ యాప్ లో ఒకరిని చేర్పించితే యాభై రూపాయల నుంచి 100 రూపాయలు లబ్ధి పొందుతారని





మోసపూరితంగా రూ. 80 వేల వరకు సంపాదించారని తెలిపారు. ఇద్ధరు ఐదు నెలల కాలంలో యాప్ ద్వారా ప్రజలను మోసం చేయగా ప్రారంభధశలోనే ఇద్ధరిని అరెస్టు చేసినట్టు ఎసిపి తెలిపారు.

# క్రీడ స్ఫూర్తి వల్ల దేశభక్తి పెంపొందుతుంది

**- హోరాహోరీగా వెల్నెస్ హాస్పిటల్స్ క్రికెట్ లీగ్ - బహుమతులు అందజేసిన డిసిపి అడ్మిన్ బస్వారెడ్డి**









**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** క్రీడ స్ఫూర్తి వల్ల యువతలో దేశ భక్తి పెంపొందుతుందని డిసిపి (అడ్మిన్)బస్వా రెడ్డి అన్నారు. నిజామాబాద్ నగరంలోని పాలిటెక్నిక్ గ్రౌండ్ లో వెల్నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్ జనవరి 27 నుంచి ఫిబ్రవరి 1 వరకు క్రికెట్ లీగ్ ను ఎండి సుమన్ గౌడ్, అసద్ ఖాన్, వివేక్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బొూదు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా 24 టీమ్స్ పేర్లు నమోదు చేసుకున్నాయి. శనివారం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిపి (అడ్మిన్) బస్వారెడ్డి విచ్చేశారు. క్రీడల్లో గెలుపొందిన విన్నర్ టీం తెలంగాణ యూనివర్సిటీ, రన్నర్ టీం చాణక్య డిగ్రీ కళాశాల నిర్మల్ టీం లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులకు పది లక్షల విలువ చేసే హెల్త్ కార్డులు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. యువతకు క్రీడలు ఎంతో ముఖ్యమని, క్రీడల వల్ల శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వెల్నెస్ హాస్పిటల్స్ క్రికెట్ లీగ్ నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడ అంటే సెల్ ఫోన్ లో గేమ్స్ అవుతున్న ఈ తరుణంలో ఇలాంటి క్రీడ పోటీల వల్ల యువతలో దాగివున్న నైపుణ్యం బయటకు వస్తుందని, జిల్లాస్థాయిలో ఆడటం వల్ల, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు ఉన్నాయన్నారు. యువకులు కాబోయే భావి భారత పౌరులు అని, క్రీడల వల్ల పరిచయాలు పెరుగుతాయని, కులం మతం తేడా లేకుండా అందరం ఒక్కటే అని యూనిటీ గా ఉండి ఆడటం క్రీడ స్ఫూర్తి వల్ల వస్తుందన్నారు. ఇది దేశభక్తిని పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. పరిష్కారం లేని సమస్య అంటూ ఉండదని యువత గమనించాలని, క్రీడ స్ఫూర్తి వల్ల ఉన్నతంగా ఎదుగుతామని, ఇది వ్యక్తి గతంగా కాకుండా దేశానికి ఉపయోగ పడుతుందని అన్నారు. హాస్పిటల్స్ లో డాక్టర్లు క్రీడలు ఆడాలని చెబుతారని, వెల్నెస్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. నిజామాబాద్ లో క్రికెట్ లీగ్ ను ఏర్పాటు చేసి నిజామాబాద్, కామారెడ్డి, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, నిర్మల్ నుంచి వివిధ కళాశాలల నుంచి టీమ్స్ వచ్చేలా చొరవ చూపి,దిగ్విజయంగా పూర్తిచేసిన వెల్నెస్ హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ కుమార్ ను అభినందిస్తున్నామన్నారు. ఈ క్రీడలను ప్రతి సంవత్సరం ఇలాగే కొనసాగించాలని సూచించారు. హైదరాబాదులో వెల్నెస్ హాస్పిటల్ ఎన్నో వైద్య సేవలు అందిస్తుందని, నిజామాబాదులో ఏడవ బ్రాంచ్ ను ను ఏప్రిల్ లో ప్రారంభించడం జిల్లా ప్రజలకు సువర్ణ అవకాశమన్నారు.

**విజయం సాధించిన తెలంగాణ యూనివర్సిటీ జట్టు**

ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్ లో నిర్మల్ కు చెందిన చాణక్య డిగ్రీ కాలేజ్, తెలంగాణ యూనివర్సిటీ జట్టులు తలపడగా మొదట టాస్ గెలిచిన తెలంగాణ యూనివర్సిటీ జట్టు ఫిల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన చాణక్య డిగ్రీ కళాశాల జట్టు నిర్ణీత 12 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 125 పరుగులు చేసింది. అనంతరం 126 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన తెలంగాణ యూనివర్సిటీ జట్టు చివరి ఓవర్ లో ఒక బంతి మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో ప్రతిభ కనబరిచిన మోసిన్ కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరిస్ ను మోసిన్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నార్త్ ఎం అర్ ఓ నాగర్జున, క్లస్టర్ హెడ్ భార్గవ్, జిఎం మన్నె రాజేష్, శ్రీధర్, నీల మహేష్, వెల్నెస్ హాస్పిటల్ సిబ్బంది, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎం.ఈ.ఎస్ ప్రొబెషనరీ అధికారుల బృందం క్షేత్రస్థాయి అధ్యయనం



**అదనపు కలెక్టర్ తో భేటీ ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**

నిజామాబాద్, ఫిబ్రవరి 01 : తమ శిక్షణలో భాగంగా క్షేత్ర స్థాయిలో వివిధ అంశాల అధ్యయనం కోసం నిజామాబాద్ కు కేటాయించబడిన మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీసెస్ ప్రొబెషనరీ అధికారుల బృందం శనివారం జిల్లాకు చేరుకుంది. 30 మందితో కూడిన అధికారుల బృందం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ అంకిత్ తో ఆయన ఛాంబర్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారినుద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయి అధ్యయనం సందర్భంగా వివిధ వర్గాల వారి కోసం అమలవుతున్న కార్యక్రమాల తీరును నిశితంగా పరిశీలించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని పరిస్థితులను ఆకళింపు చేసుకునేందుకు ఈ అధ్యయనం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. జిల్లా స్థితిగతులు, స్థానిక పరిస్థితుల గురించి క్లుప్తంగా వారికి అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ లు, డివిజన్, జిల్లా స్థాయి కేంద్రాలుగా అధికార యంత్రాంగం పరిపాలన కొనసాగుతుందని వివరించారు. నిజామాబాద్ జిల్లా వ్యవసాయాధారిత ప్రాంతమైనందున 70 నుండి 80 శాతం మంది ప్రజలు సాగు రంగంపైనే ఆధారపడి జీవనాలు సాగిస్తారని అన్నారు. శ్రీరాంసాగర్, అలీసాగర్ వంటి జలాశయాలతో పాటు జిల్లాలో పరీవాహక ప్రాంతం కలిగి ఉన్న జీవనది గోదావరిని ఆధారంగా చేసుకుని వివిధ రకాల పంటలు సాగు చేస్తారని, వరి, పసుపు, మొక్కజొన్న, ఎర్రజొన్న అధిక విస్తీర్ణంలో పండిస్తారని

# శాసన మండలి ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**- పక్కాగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు**



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:నిజామాబాద్, ఫిబ్రవరి 01 :** శాసన మండలి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. శాసన మండలి పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలతో కూడిన పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నిజామాబాద్ జిల్లాలో చేపట్టిన చర్యల గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సీఈఓ దృష్టికి తెచ్చారు. జిల్లాలో పట్టభద్రులకు సంబంధించి 33 మండలాలలోని 48 పోలింగ్ కేంద్రాల పరిధిలో 30593 మంది ఓటర్లు, ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 33 పోలింగ్ కేంద్రాల పరిధిలో 3529 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ పక్కాగా అమలయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరుపుతూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు సంబంధించి పాటించాల్సిన నిబంధనల గురించి ఎన్నికల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆయా రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, వాల్ రైటింగ్, జెండాలు, ప్రకటనలను తొలగించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఎక్కడ కూడా ఏ చిన్న అలసత్వానికి సైతం తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఎం.సీ.ఎం.సీ కమిటీని ఏర్పాటు చేశామని, పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలలో వచ్చే ప్రసారాలను నిశితంగా పరిశీలన జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఆయా రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలకు అనుగుణంగా జారీ చేస్తామన్నారు. ఈ.సీ మార్గదర్శకాల మేరకు నిఘా బృందాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వీ.సీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై కీలక సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను తప్పిదాలకు తావులేకుండా పక్కాగా రూపొందించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 7వ తేదీలోపు పరిష్కరించాలని గడువు విధించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగే పోలింగ్ ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకంగా జరిగేలా ఏర్పాట్లు చేసుకోవాలని హితవు పలికారు. ఎన్నికల సిబ్బందిని నియమిస్తూ, వారికి శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే బ్యాలెట్ బాక్సులను సరిచూసుకోవాలని, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.